


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 2001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com
ఫోన్ : 0891-2844000

16 -22 , ఏప్రిల్ 2023

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan

సంపుటి : 2 | సంచిక : 62 | పేజీలు : 6


విశ్వకళలకు వేదికగా నిలిచే సరస్వతి నిలయాలు విశ్వవిద్యాలయాలు. ఇవి ఉన్నత చదువునే కాదు వైజ్ఞానిక విజ్ఞానాన్ని, కళలను, కళాకారులను ప్రోత్సహించే వేదికలు కూడా. ఇలాంటి ఎన్నో వేదికలకు పుట్టినిల్లు ఆంధ్ర విశ్వవిద్యాలయం. ఒకపక్క విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దుతూనే మరోపక్క వెండి తెర మెచ్చిన నటులను తయారు చేసిన ఘనత ఈ విశ్వవిద్యాలయం సొంతం. వర్సిటీలోని ఆరుబయలు రంగస్థలం ద్వారా నటనలో ఎందరికో ఓనమాలు దిద్ది.. తెలుగు తెర మెచ్చిన నటులుగా తీర్చిదిదద్దింది. అయితే దశాబ్దాలు విరామం తర్వాత గత మెంతో ఘన కీర్తినొందిన ఈ ఆరుబయలు రంగస్థలానికి వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి జీవం పోస్తుండడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆధునిక సమాజానికి అనుగుణంగా ఒక పక్క థియేటర్ ఆర్ట్స్, సంగీతం విభాగాలను అభివృద్ధి చేస్తున్న వీసీ మరోపక్క నాటక రంగాన్ని, కళాకారులకు ప్రోత్సాహించేందుకు ఏయూ ఆరుబయలు రంగస్థలాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతుండటం కళాకారుల్లో నూతన ఉత్తేజాన్ని నింపుతోంది.




## కళారంగ ప్రోత్సహానికి

# ఏయూ రంగస్థలం

- కళాకారుల ప్రోత్సాహించేందుకు వీసీ ప్రసాదరెడ్డి చారిత్రక నిర్ణయం
- దశాబ్ధల తరువాత అందుబాటులోకి ఏయూ ఆరుబయలు రంగస్థలం
- కళాకారుల కార్యక్రమాలకు ఉచితంగా ఇవ్వనున్నట్లు వీసీ వెల్లడి
- 26న వర్సిటీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ప్రారంభం కానున్న సేవలు


వివరాలు 2లో


## హిజ్రాల జీవన విధానంపై పరిశోధనకు సీఎం అభినందన



**ఏయూ న్యూస్, ఏప్రిల్ .** హిజ్రాల జీవన విధానంలో పరిశోధనలు చేసిన ఆంధ్రవిశ్వవిద్యాలయం సోషల్ వర్కు విభాగ విద్యార్థిని పోలిమెట్ల అమిత ను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభినందించారు. ఇటీవల ఈ పరిశోధనలకు ఆంధ్రవిశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్న అమిత అమరావతిలోని క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కలిసి తన పరిశోధన అంశాలను వివరించారు. ఈ సందర్భంగా హిజ్రాల స్థితిగతులు, జీవనశైలి అంశాన్ని ఎంచుకుని అనేక ఆశక్తి కర విషయాలను వెలుగులోకి తెస్తూ ఆమె చేసిన పరిశోధనను సీఎం ప్రశంసించారు. రాష్ట్ర వ్యాప్తంగా 9 జిల్లాలు నుంచి 30 మంది చోప్పున హిజ్రాల సమస్యలను 270 మంది హిజ్రాలను స్వయంగా కలిసి వారి సమస్యలు గుర్తించారు. వీరిలో 268 మందితమ వివరాలను సిద్ధాంత గ్రంథంలో పోందుపర్చేందుకు అంగీకరించారు. ఇద్దరు మాత్రమే తమ వివరాలు బహిర్గతం చేయవద్దని పేర్కోన్నట్లు అమిత పేర్కోన్నారు. హిజ్రాల సమస్యలు గురించి పరిశోధకరాలు అమిత వివరిస్తూ హిజ్రాలకు ప్రత్యేక కేటాయింపులు జరగాలని, హిజ్రాలకు గృహా


తరువాయి 3లో


## ఆఈట్ నోటిఫికేషన్ విడుదల

▸▸ మే 3న రాష్ట్ర వ్యాప్తంగా పరీక్ష నిర్వహణ ▸▸ వెల్లడించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి

**ఏయూన్యూస్, ఏప్రిల్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కోర్సులో ప్రవేశాలకు నిర్వహించే ఆఈట్ 2023 ప్రవేశ పరీక్షకు దరఖాస్తు గడువు ఈ నెల 25వ తేదీ వరకు సమయం ఉందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి పేర్కోన్నారు. ఏప్రిల్ 17వ తేదీన ఏయూ సెనేట్ మందిరంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశం లో ఇంజనీరింగ్, బిటెక్, ఎంటెక్ కోర్సు గురించి వివరాలు వెల్లడించారు. ఆఈట్ 2023 నోటిఫికేషన్ ఇప్పటికే విడుదల చేసామని ఇంటర్ విద్యార్హత కలిగిన, ఇంటర్ చివరి సంవత్సరం పరీక్షలు రాసిన వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ 750 అపరాధ రుసుముతో ఈ నెల 30వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మే 3వ తేదీన విశాఖపట్నం, రాజమహేంద్ర వరం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, కడపలో ఏర్పాటు చేసిన 30 పరీక్ష కేంద్రాలలో పరీక్షను నిర్వహించి, మే 5వ తేదీన ఫలితాలు విడుదల చేస్తామన్నారు. ఈ కోర్సులో చేరిన విద్యార్థులు నాలుగు సంవత్సరాల అనంతరం బిటెక్ డిగ్రీతో వెళ్లే అవకాశం ఉందన్నారు. విద్యార్థి కోరితే ఎంటెక్ కోర్సును సైతం పూర్తిచేసే అవకాశం కల్పిస్తామన్నారు. ప్రస్తుతం ఆఈట్ 2023 ద్వారా కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్‌లో 360, ఇసిఈలో 60, మెకానికల్ ఇంజీనరింగ్, సివిల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో 30 సీట్లు చొప్పున భర్తీ చేయడం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు వెంటనే వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసు కోవాలన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల నుంచి 1250కిపైగా క్యాంపస్



ప్లేస్‌మెంట్స్ జరిగాయన్నారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో అత్యధికంగా రూ 84 లక్షల వేతనంతో ఒక విద్యార్థిని ఉపాధి అవకాశాన్ని సాధించిందన్నారు. సైన్స్ కళాశాల నుంచి 850 మంది ఇప్పటికే ఉపాధి అవకాశాలు సాధించారని, వీరికి త్వరలో ప్లేస్‌మెంట్ లెటర్స్ వారి తల్లిదండ్రుల సమక్షంలో అందించే విధంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం లో విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్న విధానం ప్రత్యక్షంగా వివరించారు. ఆ హబ్, ఏయూ డిజిటల్ జోన్ భవనం, ఏయూ ఫార్మశీ ఇంక్యుబేషన్ సెంటర్‌ల ప్రత్యేకతలను వివరించారు. వీటికి సంబంధించిన సంక్షిప్త వీడియోలను ప్రదర్శించారు. త్వరలో క్యాంపస్ విజిట్ ఏర్పాటు చేస్తామని, మీడియా మిత్రులు రావాలని ఆహ్వానించారు. కార్యక్రమంలో ప్రవేశాల సంచాలకులు ఆచార్య డి.ఏ నాయుడు తదితరులు పాల్గొన్నారు.









# కళారంగ ప్రోత్సహానికి ఏయూ రంగస్థలం

**ఏయున్యూస్, ఏప్రిల్ :** తెలుగు కళారంగానికి, వెండి తెరకు విశిష్ట సేవలందించిన ఏయూ అరుబయలు రంగస్థలం మరోసారీ పూర్వ వైభవాన్నీ సంతరించుకొనుంది. ప్రస్తుతం వర్సటిలో శరవేగంగా జరుగుతున్న ఆధునికరణ పనులే ఇందుకు నిదర్శనం. పైగా కళలను, కళాకారులను ప్రోత్సహించేందుకు ఈ వేదికను ఉచితంగా ఇవ్వనున్నట్లు వీసీ వెల్లడించడంతో కళాకారులకు మరింత ప్రోత్సహం లభిస్తుందని, వర్సిటీ కళారంగం పూర్వ వైభవాన్ని సంతరిచ్చుకుంటుందని విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శ నకు ఉపయుక్తంగా ఆరుబయలు రంగస్థలాన్ని పూర్తి స్థాయిలో ఆధునికీకరిస్తున్నారు. ప్రస్తుతం ఆయా పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ నెల 26న ఆంధ్ర విశ్వవిద్యా లయం 98వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆధునికరించిన ఈ అరుబయలు రంగస్థలాన్ని ప్రారంభించెందుకు ఏయూ యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది.



## కళాకారులకు ఉచితంగా..:



కళా రంగానికి విశిష్టమైన సేవలు అందించిన ఘనత ఆంధ్ర విశ్వ విద్యాలయం సొంతం. 1957 లోనే ఏయూ కళాకారులు, కళలను ప్రోత్సహించేందు కు ఆరుబయలు రంగస్థలం అందుబాటులోకి తేవడం జరిగింది. ఈ రంగస్థలం లో ప్రదర్శనలు చేసిన ఎంతోమంది కళాకారులు వెండితెరపై వెలుగొందారు. ఎన్టీఆర్, ఏఎన్ఆర్ వంటి దిగ్గజ కథానాయకులు సైతం ఈ ఆరుబయలు రంగస్థలంలో ప్రదర్శనలు తిలకించడం జరిగింది. సినీ రంగ వైభవానికి ఈ ఆడిటోరియం ద్వారా ఏయూ విశిష్టమైన సేవలు అందించింది. అలనాటి పూర్వవైభవాన్ని కళా రంగానికి మరోసారి ఆంధ్ర విశ్వవిద్యాలయం ద్వారా అందించడానికి పెద్ద ఎత్తున కృషి చేస్తున్నాం. ఇందులో భాగంగానే వర్సిటీ ఆరుబయలు రంగస్థలాన్ని పూర్తిస్థాయిలో ఆధునికరించడం జరిగింది. ఈ నెల 26న వర్సిటీ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకుని ఈ రంగస్థలాన్ని అందుబాటులోకి తేనున్నాం. కళాకారులను ప్రోత్సహించే విధంగా ఈ సేవలను ఉచితంగా వినియోగించుకునేందుకు అవకాశం కల్పించనున్నాం. కేవలం విద్యుత్ చార్జీలు మాత్రమే చెల్లించి కళాకారులు, కళారంగ ప్రతినిధులు ఈ సేవలను వినియోగించుకునే వెసులు బాటు కల్పిస్తున్నాం.

## దాతలు సహకారంతో..

నెక్కంటి సీవుడ్స్, కోరమండల్ పెయింట్స్ సంస్థలు అందించిన దాదాపు రూ.50 లక్షలతో వేదిక ఎదుటి ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. వీసీ ప్రసాదరెడ్డి సూచనలతో ఆయా సంస్థలు ఈ అరుబయలు రంగస్థలం ఆధునికరణకు సహకారం అందిస్తున్నాయి. గతంలో వేదికను తీర్చిదిద్దగా ప్రస్తుతం వేదిక ముందు 600 మంది వరకు ప్రేక్షకులు కూర్చొని ప్రదర్శనలు వీక్షించే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందుకోసం అక్కడ పూర్తిగా శిదిలమైన బెంచీలా స్థానంలో దృఢమైన సిమెంట్ బెంచీల ఏర్పాటు జరుగుతోంది. తొలితా ఫ్లోరింగ్ పనులు పూర్తి చేసిన అధికారులు ప్రస్తుతం ప్రేక్షకులు కూర్చునే విధంగా బెంచీల ఏర్పాటు చేస్తున్నారు.

## వీసీ భవిష్యత్ విజన్

విద్యార్థులను చదువుతో పాటు వారి ఆసక్తి అనుగుణంగా భిన్న రంగాల్లో ప్రోత్సహించాలనే వీసీ ఆచార్య ప్రసాద్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా నటన, సంగీతం అంశాల్లో అనేక మార్పులు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా రంగస్థలం విభాగానికి ఆధునికత అద్దాలనే సంకల్పంతో వీసీ ప్రసాదరెడ్డి ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే ఈ దిశగా పలు నిర్ణయాలు తీసుకున్న వీసీ... సెయింట్ లూక్స్ తో ఒప్పందంలో భాగంగా రూ.12 కోట్లతో ఏయూ సంగీత విభాగంలో డిజిటల్ డిటిఎస్ థియేటర్ సేవలను అందుబాటులోకి తెచ్చారు. ఈ థియేటర్ ద్వారా ఆడియో, వీడియో కోర్సులను విద్యార్థులకు అందించనున్నారు. ఇప్పటికే రూ.3.5 కోట్లతో తొలి పేజీ పనులు పూర్తిగా, రూ. 4.5 కోట్ల రెండో విడత పనులు జూలై నాటికి పూర్తికానున్నాయి. సంగీత రంగంలో స్థిరపడాలని ఆకాంక్షించే విద్యార్థుల భవిష్యత్తుకు ఈ నిర్ణయాలు పూల బాటలు వేయనున్నాయి.

## చారిత్రక ప్రాధాన్యం

కళారంగానికి విశిష్ట సేవలు అందించిన ఏయూ కె.వి. గోపాలస్వామి ఓపెన్ ఎయిర్ థియేటర్ కు ఎంతో ఘనమైన చరిత్ర ఉంది. నాటకరంగం పై ఆసక్తి కలిగిన పూర్వ రిజిస్ట్రార్ కె.వి.గోపా లస్వామి ఆలోచన మేరకు 1957లో ఏయూ లో ఈ ఆరుబయలు రంగస్థలం నిర్మాణం జరిగింది. ఇక్కడ ప్రదర్శించే నాటకాలను తిలకించడానికి ఎన్టీ రామారావు, అక్కినేని నాగేశ్వరరావు వంటి దిగ్గజ నటులు కూడా హాజరయ్యేవారు. భానుమతి, చాట్ల శ్రీరాములు, అబ్బూరి గోపాలకృష్ణ, సాక్షి రంగారావు, వంకాయల సత్యనారాయణ, మిస్రో వంటి నాటక, సినీ రంగ ప్రముఖులు ఈ వేదికను ఆధారంగా చేసుకుని వెండితెరపై వెలుగొందారు. ఏఎన్ఆర్ (అక్కినేని నాగేశ్వరరావు)ను ఓపెన్-ఎయిర్ థియేటర్, ఇక్కడి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. దీంతో ఆయన డిపార్ట్‌మెంట్ లో గోల్డ్ మెడల్ సంస్థ కోసం గణనీయమైన మొత్తాన్ని విరాళంగా అందజేశారు.







## నిర్మాణ పనులు ఇలా...

ప్రస్తుతం రూ.70 లక్షలు వెచ్చించి పునర్నిర్మించారు. వేదికను 24 అడుగుల ఎత్తులో రెండంతస్తుల బ్యాక్ స్టేజీతో సిద్దం చేశారు. వేదికకు ఇరువైపులా గ్రీన్ రూమ్లు నిర్మించారు. రంగస్థలంపై వివిధ ప్రకృతి సిద్ధ సన్నివేశాలను ప్రదర్శించడానికి ఆధునిక సైక్లోరమా వ్యవస్థను ఏర్పాటు జరిగింది. 600 మంది ప్రేక్షకులు కూర్చునే విధంగా సిమెంట్ బెంచీలను సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే ఫ్లోరింగ్ పనులు పూర్తికాగా సీటింగ్ అరేంజ్మెంట్స్ పనులు సరవేగంగా జరుగుతున్నాయి. వేదికపై కళాకారులకు ఉపయుక్తంగా ఒక టాయిలెట్ బ్లాక్ ని, వేదికకు పక్కనే ప్రేక్షకుల కోసం ప్రత్యేకంగా ఒక టాయిలెట్ బ్లాక్, ఎలివేషన్, గ్రిల్స్ ఏర్పాట్లు, వర్షం కురిసిన సమయంలో నీరు బయటకు వెళ్లడానికి ప్రత్యేకంగా డ్రైనేజీ వ్యవస్థను అందుబాటులోకి తేనున్నారు. మరికొన్ని రోజుల్లో ఆయా పనులన్నీ పూర్తి కానున్నాయి.

# హిజ్రాల జీవన విధానంపై పరిశోధనకు సీఎం అభినందన

▶▶ మొదటి పేజీ తరువాయి



సముదాయంతోపాటు 20 వేలు ఆదాయం వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలిపారు. వారికి చదివేందుకు ప్రత్యేక కేటాయింపులు,వసతి ఏర్పాటు చేయాలని, అలాగే స్కిల్ ట్రైనింగ్ అందించి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలన్నారు. హిజ్రాలకు ఇప్పటికే ఆరోగ్యశ్రీ సేవలు, ఉచిత రేషన్, వంటి సౌకర్యాలు ప్రభుత్వం కల్పించిందని చాలా మందికి ఇంకా ఈ సేవలు అందలేదన్నారు. ఈ నేపధ్యంలో ప్రభుత్వం హిజ్రాల సమస్యల పై దృషి సారించాలన్నారు. సమాజంలో హిజ్రాలను అంటరాని తనం తో చూస్తున్నారని అంటరానితనం లేకుండా అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. హిజ్రాలకు వృద్దాప్య ఆశ్రమాలు నిర్మించాలని, హిజ్రాలకు అద్దెకు ఇల్లు కూడా ఇవ్వని పరిస్థితి ఉందని వారికి అద్దెఇళ్లు ఇచ్చేవిధంగా ప్రజల్లో అవగాహన కల్పించాల్సి ఉందని అమిత పేర్కోన్నారు. చిన్నతనంలోనే పిల్లలను గుర్తించి వారిని అవగాహన కల్పించాలన్నారు. హిజ్రా అని తెలిసిన వెంటనే తల్లిదండ్రులు కూడా హిజ్రాలను బయటకు పంపించి వేస్తున్నారని, లేదా వారిని ఇట్లోనే ఉంచి వేస్తున్నారని సమాజం అంటూ తెలియకుండా చేస్తున్నారని ఇలాంటి పరిణామాలను హిజ్రాలు ఎదుర్కోంటున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు వీరిని ఆదరించాలని సూచించారు. తల్లిదండ్రుల్లో కూడా అవగాహన లేక పోవడం వలన ఎవరూ వీరిని ఆదరించకపోవడం వలన హిజ్రాలు సమాజంలో ఉన్న హిజ్రాలతో కలిసిపోయి యాచకం వృత్తి ని ఆరంబించి జీవనం సాగిస్తున్నారన్నారు.

**మొదటి సారిగా హిజ్రాను మాట్లాడిన అమిత**

తాను 2016 లో బెంగుళూరు సెంట్ జోసప్ కళాశాలలో అసిస్టెంట్ ప్రోఫెసర్‌గా పనిచేస్తున్నప్పుడు తాను వంటరిగా వస్తున్న నేపధ్యంలో హిజ్రాను చూసాను అనుకోకుండా హిజ్రాను బాగున్నారా అని పలకరించాను. దాంతో ఆ హిజ్రా ఏడ్చివేసింది ఎందుకు ఏడుస్తున్నావని పలకరించగా ఇంతర వరకు నన్న బాగున్నారా అని పలకరించినవారు లేరని హిజ్రా సమాదానం చెప్పిందని అమిత తెలిపారు. అలాగే వారి సమస్యలు తెసుకున్న నేను ఆంధ్రాయూనివర్శటిలో 2019 సోషల్ వర్కు విభాగం నా పరిశోధనకు శ్రీకారం చుట్టాను. నా గైడ్ ఆచార్య విశ్వస్వరరావు వారి సహకారంతో నేను నా పరిశోధన ప్రారంభించి 9 జిల్లాలు నుంచి 270 హిజ్రాల సమస్యలును పై గ్రంధం రాసాను. వారి సమస్యలో ఇలా ఉన్నాయి కుటుంబంలో ఉండన్విరు, ఇంటి నుంచి బయటకు వెళ్లనివ్వరు, స్కూల్లో పిల్లల్లో ఇమడలేరు,ఎడ్యుకేషన్ ఉండదు, క్రీడల్లో పాల్గోంటే సమస్య, బయటకు వెళ్లి పోయి హిజ్రాలతో కలిసి యాచక వృత్తి చేపట్టి జీవనం సాగిస్తారు. చివరికి ఆరోగ్యం సైతం దెబ్బదింటుంది. ఇలా హిజ్రాల జీవితం పుట్టిన దగ్గర నుంచి మృతి చెందే వరకు వారిని అంటరాని వారిగానే మిగిలి పోతున్నారు. అమిత చాలా వరకు హిజ్రాకుటుంబం తల్లిడండ్రులతో మాట్లాడినట్లు తెలిపారు. చాలా వరకు కౌన్సిలింగ్ చేసినట్లు తెలిపారు. కోంతమంది తల్లిదండ్రులు వారిని ఇంటి వద్దే ఉంచేందుకు అంగీకరించారు.మరికోంతమంది అంగీకరించలేదు. హిజ్రాలకు యాక్ట్ 2019 ప్రకారం తల్లితండ్రులు వద్ద ఉండాలి. వీరిని విడిచి పెడితే శిక్షకు గురవుతారు. ఇవన్ని కూడా ప్రజల్లో అవగాహన కల్పించాల్సి ఉంటుంది.

**నీతోడు ( స్వచ్ఛంద సంస్థ) ద్వారా హిజ్రాల సంక్షేమానికి కృషి**

డాక్టర్ అమిత నీతోడు సోసైటిని 2022 లో ప్రారంబించారు ఈ సౌసైటి ద్వారా హిజ్రాలకు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. హిజ్రాలకు గుర్తింపు కార్డు, హెల్త్ కార్డు,రేషన్ కార్డు,పెన్సన్ వంటి సౌకర్యాలు కల్పించడం జరిగింది. ఇంతవరకు 200 మందికి ఈ సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. హిజ్రాల సమస్యలు పరిష్కరించే విధంగా తమ స్వచ్ఛంద సంస్థ నీతోడు సౌసైటి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పిహెచ్‌డిని ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి చేతులు మీదుగా తమ పరిశోధన కు సంబందించిన సర్టిఫికేట్ ను ఇటీవల తీసుకోవడం జరిగిందని అమిత తెలిపారు. ఈసందర్భంగా సోషల్ వర్కు విభాగం సీనియర్ ఆచార్యులు పర్యవేక్షకులు ఆచార్య కె. విశ్వేస్వరరావు, వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, తదితర ఆచార్యులు, పరిశోధకులు కు డాక్టర్ అమిత కృతజ్ఞతలు తెలియజేసారు.

# వర్సిటిలో చదివి ప్రతిభావంతులుగా ఎదగాలి

**వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి**





ఏయూ న్యూస్,ఏప్రిల్:ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యాబ్యాసం చేసి యువత ప్రతిభావంతులుగా ఎదగాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అన్నారు. టిఎల్ఎన్ సభాప్రాంగణంలో ఐఎఎస్ఈ ఫ్రెషర్స్ డే విడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానిక ముఖ్యఅతిథిగా వైస్ ఛాన్సలర్ ప్రసాదరెడ్డి పాల్గోని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం యువతను ఉద్దేశించి ప్రశంగిస్తూ భావితారాలు ఉపాధ్యాయులుగా విద్యార్థులు మారాలని సూచించారు. యువతకు ఎన్నో అవకాశాలు వర్సిటిలో కల్పించామని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వర్సిటిలో ఇంజనీరింగ్ క్యాంపస్‌లో విద్యార్థులకు స్టార్టప్స్, ఇంకుబేషన్ సెంటర్ ఏర్పాటు చేసి విద్యార్థులను పారిశ్రామిక వేత్తలుగా అభివృద్ధి సాదించే విధంగా శిక్షణ కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వర్సిటిలో చదివిన విద్యార్థులు నూటికి ఎనభై శాతం ఉద్యోగాలుసాదిస్తున్నారని, మిగతా ఇరవై శాతం విద్యార్థులు విదేశీ విద్య తోపాటు పరిశోధనకు ప్రాముఖ్యత ఇస్తున్నారన్నారు. ఈసందర్భంగా ఐఎఎస్ఇ విద్యార్థులను శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విజేతలకు బహుతులను వీసీ చేతులు మీదుగా అందజేసారు. ఈ కార్యక్రమంలో ఐఎఎస్ఈ ప్రిన్సిపాల్, ఏయూ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆచార్య టి. శోభశ్రీ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ కె.ఎం.కృష్ణమంజరి పవార్, తదితర విభాగ ఆచార్యులు, విద్యార్థులు పాల్గోన్నారు.





# ఫార్మాసీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శ్రమధాన శిబిరం

**ఏయూన్యూస్, ఏప్రిల్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఫార్మశీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రత్యే శ్రమధాన శిభిరం నిర్వహించారు. ఈసందర్భంగా కాలేజే ఆఫ్ ఫార్మా ప్రిన్సిపాల్ ఆచార్య వై. రాజేంధ్రప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులలో సేవా స్ఫూర్తిని దత్తత తీసుకున్న రెల్లి వీధి సమీప ప్రాంతంలో ఏడు రోజులు పాటు శ్రద్ధతో సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. విద్యార్థులకు సేవకార్యక్రమాలు కూడా అవగాహన ఉండాలన్నారు. సమాజంలో జరుగుతున్న విషయాలను అవగతం చేసుకోవాలన్నారు. ఏయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. హరనాథ్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా యువత వర్శిటిలో చాలాసేవా కార్యక్రమాలు చేస్తుందని తెలిపారు.. ఆంధ్రాయూనివర్శిటి జాతీయ స్థాయిలో అనే అవార్డులు కూడా సాదించిందన్నారు. ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు, కోఆర్డినేటర్లు కూడా జాతీయ స్థాయి అవార్డులు సాదించిన విషయాన్ని వివరించారు. ఆంధ్రాయూనివర్శిటి ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్. పి. శైలజ మాట్లాడుతూ మహాత్మాగాంధీని ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఎన్ఎస్ఎస్ ద్వారా కార్యక్రమాలు చేసే విధంగా శిక్షణ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి రోజు ప్లాంటేషన్ చేపట్టినట్లు తెలిపారు. ఆచార్య జి. గిరిజా శంకర్,డాక్టర్ కె. ఈశ్వర్ కుమార్, డాక్టర్ ఎ. కృష్ణమంజరిపవార్, డాక్టర్ ఎమ్ మురళీకృష్ణ,కుమార్, డాక్టర్ కె. సంతోష్ అరుణ్‌కుమార్, డాక్టర్ ఎమ్ సంజయ్ కుమార్ పాల్గోన్నారు.



## తెలుగు విభాగంలో కందుకూరి జయంతి వేడుకలు



**ఏయూన్యూస్,ఏప్రిల్ :** ఏయూ తెలుగు విభాగం ఆధ్వర్యంలో కందుకూరి జయంతి వేడుకలు ఆంధ్రవిశ్వవిద్యాలయం తెలుగు విభాగం ఆధ్వర్యంలో కందుకూరి వీరేశలింగం పంతులు గారి 175 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముందుగా కందుకూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా సమైక్యభారతి జాతీయ సమన్వయకర్త శ్రీ కన్నయ్య మాట్లాడుతూ ఆనాటి సమాజంలో ఉన్న అనేక సాంఘీక దురాచారాలను రూపుమాపటానికి తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు కందుకూరి అని కొనియాడారు. ఆత్మీయ అతిథిగా హాజరైన ఆచార్య జి యోహాన్ బాబు మాట్లాడుతూ సమాజ ఉద్ధరణకు శాశ్వత పరిష్కారం రచనా విధానమని నమ్మి అనేక సాహిత్య ప్రక్రియలలో సృజనాత్మక రచనలు చేసి సంఘ సంస్కరణకు పూనుకున్న మహామనీషి అని ఆయన దేనినైనా పనుల రూపంలో చేసిచూపించిన దార్శనికుడు అని కొనియాడారు. ప్రధాన వక్తగా విచ్చేసిన ఆచార్య వెలమల సిమ్మన్న మాట్లాడుతూ కందుకూరి ఆధునిక యుగకర్త అని తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి తన జీవితాన్ని ,ఆస్థిని ప్రజలపరం చేసిన మహోన్నతుడు కందుకూరి అని ఆయన స్త్రీ జనోద్ధరణకు,పత్రికా రంగానికి అరవిళ కృషిచేసారని , సమాజ సంస్కరణే తన దృక్పథమని నొక్కి వక్కాణిస్తూ ఎన్నో రచనలు చేసారని ముఖ్యంగా నాటక రంగం ద్వారా సమాజ సందేశాన్ని ఇచ్చిన స్ఫూర్తి ప్రధాత అని కొనియాడారు. సమాజంలో ఉన్న సాంఘీక రుగ్మతలపై తన గళాన్ని వినిపించటానికి కలాన్ని ఆయుధంగా చేసుకొని అందులో సఫలీకృతులయ్యారని అందుకే ఆయన జన్మదినాన్ని తెలుగు నాటకరంగ దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఆయన నాటకాలు సమాజ దిక్సూచియై నేటికి గొప్ప సందేశాన్ని ఇస్తూ సార్వకాలక సార్వజనీనమై వెలుగొందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డా కట్టెపోగు రత్నశేఖర్,డా మరడాన సుబ్బారావు,డా యల్ గిరీష్ కుమార్,యం స్వామి,కోస్టు గోవిందరావు,రెడ్డిపోగు మధు,స్వామి,కుశరాజు,షణ్ముగరావ్,ఢిల్లీ,ధనలక్ష్మి,,పరిశోధక విద్యార్థులు ,స్నాతకోత్తర విద్యార్థులు ,అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లీగల్ కన్సల్టెంట్ గా సత్యవరపు సతీష్



**ఏయూన్యూస్,ఏప్రిల్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యాలయం లీగల్ కన్సల్టెంట్ గా ప్రముఖ న్యాయవాది సత్య వరపు సతీష్ నియమితులయ్యారు. దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులను ఆయన ఏయు ఉపకులపతి ఆచార్య పి.వి జి డి ప్రసాదరెడ్డి నుంచి అందుకున్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అవసరమైన ఎపిడివిట్లు తయారు చేయడానికి, ఎంక్వైరీ ఆఫీసర్ గా, లీగల్ కన్సల్టెంట్ గా వర్సిటీ కోరిన సందర్భంలో న్యాయపరమైన సూచనలు సలహాలను సతీష్ అందిస్తారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నిపుణులైన న్యాయవాదులను ఎంపనల్మెంట్ చేయడం జరుగుతుంది. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎంపానల్మెంట్ జాబితాలో లీగల్ కన్సల్టెంట్ గా సత్య వరపు సతీష్ ను చేర్చడం జరిగింది. ఈ సందర్భంగా సతీష్ ను పలువురు న్యాయవాదులు అభినందించారు.

## రావిప్రోలు సుబ్రహ్మణ్యంకి ఏయూ డాక్టరేట్



**ఏయూన్యూస్,ఏప్రిల్ :** ఆంధ్రవిశ్వ విద్యాలయం గాంధీ అధ్యయన కేంద్రం పరిశోధక న చేసిన రావిప్రోలు సుబ్రహ్మణ్యంకి ఏయూ డాక్టరేట్ లభించింది. ఆచార్య ఎస్.హరనాథ,ఆచార్య ఏ.బి.ఎస్.వి రంగారావుల సంయుక్త పర్యవేక్షణలో 'పెర్సప్షన్స్ ఆఫ్ స్టూడెంట్ యూత్ ఆన్ మహాత్మ గాంధీ- ఏ స్టడీ ఇన్ ఆంధ్రయూనివర్సిటీ' అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను స్వీకరించారు. 79 సంవత్సరాల వయస్సులో ఎంతో శ్రద్ధతో డాక్టరేట్‌ను పూర్తిచేసి రావిప్రోలు సుబ్రహ్మణ్యం డాక్టరేట్ స్వీకరించారు. కోరమండల్ ఫెర్టిలైజర్స్‌లో చీఫ్ కెమిస్ట్‌గా పనిచేసి 2003లో పదవీ విరమణ చేసారు. అనంతరం ఎం.ఏ గాంధీయన్ స్టడీస్ కోర్సును మధురై కామరాజ్ యూనివర్సిటీ నుంచి పూర్తిచేసారు. నెల్లూరుజిల్లా పల్లెపాడులో స్థాపించిన పినాకిని సత్యాగ్రహ (గాంధీ) ఆశ్రమం ఎగ్జిక్యూటివ్ సభ్యునిగా పనిచేసిన సుబ్రహ్మణ్యం గాంధీజీపై ఉన్న ఆసక్తితో ఏయూలో పిహెచ్‌డి పూర్తిచేసారు. ఆంధ్రవిశ్వ విద్యాలయంలో చదువుకుంటున్న 365 మంది విద్యార్థిని విద్యార్థుల నుంచి సమాచారాన్ని సేకరించి గాంధీజీపై విద్యార్థుల్లో అవగాహన అనే అంశంపై పరిశోధన నిర్వహించారు. ప్రత్యేకంగా రూపొందించన ప్రశ్నావళిని ఉపయోగించి ఎంతో కష్టించి ఈ పరిశోధన నిర్వహించారు. విద్యార్థినులు అధికంగా గాంధీజీపై అవగాహన కలిగి ఉన్నట్లు తన పరిశోధనలో గుర్తించారు. గాంధీజీపై ఉన్న ఆసక్తితో, ఇష్టంతో తాను ఈ పిహెచ్‌డి పూర్తిచేయడం జరిగిందన్నారు. గాంధీజీపై ఇష్టంతో ప్రత్యేకంగా వెయ్యికిపైగా పుస్తకాలను ఆయన సేకరించారు.

## సత్యనారాయణమూర్తికి ఏయూ డాక్టరేట్

### అభినందించిన ఏయూ వీసీ ప్రసాద్‌రెడ్డి



**ఏయూన్యూస్,ఏప్రిల్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యాలయం ఎడ్యుకేషన్ విభాగంలో పరిశోధన చేసిన ఆర్ సత్యనారాయణ మూర్తి ఏయూ పిహెచ్‌డి అవార్డు లభించింది. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి కార్యాలయంలో సత్యనారాయణ మూర్తికి పిహెచ్‌డి ప్రొసీడింగ్ అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏయూ ఎడ్యుకేషన్ విభాగం హెడ్ డాక్టర్ షారోన్ రాజు తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు. అలాగే విభాగం ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు సత్యనారాయణ మూర్తి ని అభినందనలు తెలియజేసారు.

## ఈ వారం డాక్టరేట్లు



## ఇంధ్రసేనకు ఏయూ డాక్టరేట్

**ఏయూన్యూస్,ఏప్రిల్ :** ఆంధ్రవిశ్వ విద్యాలయం కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విబాగంలో పరిశోధన చేసిన పి. ఇంధసేనకు పిహెచ్‌డి అవార్డు లభించింది. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద రెడ్డి ఛాంబర్‌లో ఇంధ్రసేనకు పిహెచ్ అవార్డుకు సంబందించిన ప్రొసీడింగ్ అందించి అభినందనలు తెలిపారు. అలాగే పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఫ్యాకల్టీ, పరిశోధకులు, విద్యార్థులు ఆయన కు అభినందనలు తెలిపారు.



## పి.ఆర్ నాగమల్లికు ఏయూ పిహెచ్‌డి అవార్డు



**ఏయూన్యూస్,ఏప్రిల్,** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల, హిస్టరీ విభాగంలో పి.ఆర్ నాగమల్లిలకు పిహెచ్‌డి అవార్డు లభించింది. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పివిజిడి. ప్రసాదరెడ్డి చాంబర్‌లో నాగమల్లికు పిహెచ్‌డి ప్రొసీడింది అందించి అభినందనలు తెలిపారు. ఏయూ విభాగాం ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## గోపాలనాయుడుకు తెలుగు లో పిహరెచ్‌డి అవార్డు



**ఏయూ న్యూస్, ఏప్రిల్,** పి. గోపాలనాయుడుకు సాహిత్యసేవ అనే సిద్ధాంత గ్రంథం లో గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో పరిశోధన చేసారు. ఈసందర్భంగా ఆయనకు పిహెచ్‌డి అవార్డు లభించింది. ఈసందర్భంగా ఏయూ తెలుగు విభాగం సీనియర్ ఆచార్యులు డాక్టర్ వెలమల సిమ్మన్న గోపాలనాయుడును అభినందించారు. అనంతరం మాట్లాడుతూ గోపాలనాయుడు మంచి సాహిత్య వేత్తని, రచయితని ప్రశంసించారు. తెలుగు బోధనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తారన్నారు. తెలుగు లో పాఠాలు ను విద్యార్థులుకు భోధన చేయడం ఎంతో సామర్థ్యంతో బోధన చేసారన్నారు. బ్బవరం డిగ్రీ కళాశాలలో తెలుగు అద్యాపకులుగా గోపాలనాయుడు పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

## రిజిస్ట్రార్ కృష్ణమోహన్ కు స్కిల్ ట్రైనింగ్ శిక్షణ పుస్తకాన్ని అందించిన డాక్టర్ షేక్ సులైమాన్



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్రా యూనివర్సిటీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ రాజనీతి శాస్త్ర విభాగం గౌరవ ప్రొఫెసర్ డాక్టర్ షేక్ సులైమాన్ రిజిస్టర్ ఆచార్య వి కృష్ణ మోహన్‌కి బిల్డింగ్ పర్సనాలిటీ అండ్ ఎంప్లాయబిలిటీ స్కిల్స్ అనే పుస్తకాన్ని అందించారు. ఆఫీసులో కలిసి మర్యాదపూర్వకంగా పుస్తకం అందజేశారు. విద్యార్థుల్లో ఉపాధిని పెంపొందించేందుకు అవసరమైన నైపుణ్యాలపై ఈ పుస్తకాన్ని రచించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత సులేమాన్‌ను రిజిస్టర్ చేయగా వి.కృష్ణమోహన్ అభినందించారు. కార్యక్రమంలో ఏయూఐపీ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం పాల్గొన్నారు.

## ఏయూతో కూర్మ ఐటి సొల్యూషన్స్ ఎంఓయూ







**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్రవిశ్వ విద్యాలయంతో కూర్మ ఐటి సొల్యూషన్స్ సంస్థ అవగాహన ఒప్పందం చేసుకుంది. ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ఒప్పంద పత్రాలపై ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, కూర్మ ఐటి సొల్యూషన్స్ సిఈఓ పి.అప్పల నాయుడులు సంతకాలు చేసారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ఆచార్య ఎస్.బాల ప్రసాద్, పి.అచ్యుత సత్య కుమార్ తదితరులు పాల్గొన్నారు. అవగాహన ఒప్పందంలో భాగంగా పర్యావరణ సంబంధంగా ఏయూ నిర్వహించే పలు పరిశోధన ప్రాజెక్టుల్లో అవసరమైన సాంకేతిక సహకారం కూర్మ ఐటి సొల్యూషన్స్ అందిస్తుంది.



## జాతీయ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఫార్మశీ కళాశాల ఆద్వర్యంలో ఈ నెల 29వ తేదీన నిర్వహించనున్న 'రీసెంట్ ట్రెండ్స్ ఇన్ రేషనల్ డ్రగ్ డిస్కవరీ' జాతీయ సదస్సు పోస్టర్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి శుక్రవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్ పదవీ విరమణ పురస్కరించుకుని ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణ మోహన్, ఆచార్య జి.గిరిజా శంకర్, వి.గిరిజా శాస్త్రి, కె.ఈశ్వర్ కుమార్, ఎం.మురళీకృష్ణ కుమార్, ఎ.కృష్ణ మంజరి పవార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏయూ క్యాంపస్ ను క్లీన్ క్యాంపస్ గా తీర్చిదిద్దాలి

### వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి


6 వ పేజీలో

ఏయూ న్యూస్, ఏప్రిల్ : క్యాంపస్‌లో ప్రతి నెల క్లీన్ క్యాంపస్ గా తీర్చిదిద్దాలని ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి విద్యార్థులు, ఉద్యోగులకు సూచించారు. ఈసందర్భంగా శానిటేషన్, బ్యూటిఫికేషన్ విభాగం ఏర్పాటు చేసిన క్లీన్ అండ్ గ్రీన్ క్యాంపస్ ప్రొగ్రామ్‌కు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంబించారు. అనంతరం మాట్లాడుతూ క్యాంపస్‌లో విద్యార్థులు ఉద్యోగులు ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా డస్ట్ బిన్ వాడాలన్నారు. వర్సిటిలో ప్లాస్టిక్ నిషేధం ఉందని అందరూ గ్రహించాలన్నారు. అనంతరం ఏయూ పరిపాలనా విభాగం వద్ద నుంచి వివిద ప్రాంతాల్లో స్వచ్ఛత కార్యక్రమాన్ని శానిటేషన్, బ్యూటిఫికేషన్ డీన్ డాక్టర్ ఉజ్వల్ కుమార్ ఘటక్ ఆధ్వర్యంలో సైనికోద్యోగులు, శానిటేషన్ ఉద్యోగులు, విద్యార్థులు శ్రమధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏయూ శానిటేషన్ బ్యూటిఫికేషన్ డీన్ డాక్టర్ ఉజ్వల్ కుమార్ ఘటక్, ఏయూ ఎడ్యుకేషన్ విభాగం హెడ్ ఆచార్య షారోన్ రాజు, ఫ్యాకల్టీ పాల్గొనగా ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి విద్యార్థులకు మెటీరియల్ అందించారు.







## 23 నుంచి ఏయూ దూరవిద్య బిఎస్సీ రెండవ సంవత్సరం పరీక్షలు

ఏయూ న్యూస్, ఏప్రిల్ :ఆంధ్రవిశ్వవిద్యాలయం దూరవిద్యా కేంద్రం నిర్వహించే ద్వితీయ సంవత్సరం బి.ఎస్సీ అకాడమిక్ ఇయర్ 2022-23 ప్రాక్టికల్స్, తోపాటు పెర్సనల్ కాంటాక్ట్ ప్రోగ్రామ్ లు ఈనెల 23 నుంచి ఏప్రిల్ 30 వరకు నిర్వహించ నున్నట్లు ఏయూ దూరవిద్యా కేంధ్రం డైరెక్టర్ ఆచార్య కె. విశ్వేశ్వరరావు తెలిపారు. ఏయూ వెబ్‌సైట్ లో వివరాలు పొందుపర్చినట్లు తెలిపారు. అలాగే విద్యార్థులు నమోదు చేసుకున్న పరీక్ష సెంటర్లు కాకుండా మార్పులు జరిగాయన్నారు. శ్రీకుకుళం ప్రభుత్వ డిగ్రీకళాశాల పురుషులు బదులుగా హెపిఎన్ డిగ్రీ కళాశాల శ్రీకాకుళం, బివికె కళాశాల విశాఖపట్నం బదులుగా విశాఖ మహిళా డిగ్రీ కళాశాలకు మా మార్పు జరిగిందన్నారు. ఇతర వివరాలు వెబ్‌సైట్ లో ఉంచామన్నారు.

## బిపిఇడి కోర్సుకు దరఖాస్తులు ఆహ్వానం

### వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఆచార్య ఎన్. విజయమోహన్

ఏయూ న్యూస్, ఏప్రిల్, పి.బి.ఇడి, డిప్లమా ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సుకు నోటిఫికేషన్ జారీ అయిందని డిగ్రీ ఉత్తీర్ణత సాదించిన విద్యార్థులు బిపిఇడి కోర్సుకు, ఇంటర్ ఉత్తీర్ణత, ఇంటర్ ఆఖరిసంవత్సరం పరీక్ష రాసిన వారు డిప్లమా ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సు చదివేందుకు దరఖాస్తు చేసువాలని ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ ఆచార్య ఎన్. విజయమోహన్ తెలిపారు. ఈనెల 10 వతేదీ వరకు ఎటువంటి అపరాదరుశుం లేకుండా విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నోటిఫికేషన్ జారి జేసిందని విద్యార్థులు నాగార్జున యూనివర్శిటి వెబ్‌సైట్ పరిశీలించి దరఖాస్తు చేసుకోవచ్చని పిఇసెట్ 2023 కన్వీనర్ డాక్టర్ పాల్ తెలిపారు.



# క్యాంపస్‌లో పరిసరాలు పరిశుభ్రత అవసరం

5వ పేజీ తరువాయి



## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి

**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** క్యాంపస్‌లో పరిసరాలు పరిశుభ్రత అవసరమని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో శుక్రవారం నిర్వహించిన స్వచ్ఛక్యాంపస్ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో వర్సిటీలో వివిధ కోర్సులో శిక్షణ పొందుతున్న సైనికోద్యోగులు భాగస్వాములయ్యారు. స్వయంగా శ్రమదానం చేసి వర్సిటీలో పలు ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సైనికోద్యోగులను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అబినందించారు. అలాగే వర్సిటీని పరిశుభ్రంగా తీర్చిదిద్దడంలో సైనికోద్యోగులు భాగం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను భాగస్వాములను చేస్తూ శ్రమదానం కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. యువత భాగస్వాములు కావడం వలన మెరుగైన ఫలితాలు సాధించడం వీలవు తుందన్నారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, విద్య విభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు, శానిటేషన్-బ్యూటిఫికేషన్ విభాగం డీన్ డాక్టర్ ఉజ్వల్ కుమార్ ఘటక్ తదితరులు పాల్గొన్నారు.





















Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422